

# జీవితం జీవించడానికే

"పోయిన మనుష్యులతోపాటు మిగిలి ఉన్న మనుష్యుల జీవితాలు దిగులుతోనూ, వేదనతోనూ నిస్సారం కారాదు. మరణం అసహజంగా సంభవించే కార్యమేమీ కాదు. ఎంతటి ఆత్మీయులు పోయినా ఆ కారణంగా మ జీవితాలు వెలుగును కోల్పోగూడదు. జీవితం జీవించటానికే."

**అభాచంద్**

రాత్రి పదకొండు గంట అయింది. బాల్కనీలో అసహనంగా అటూ ఇటూ తిరుగుతున్నాడు భాస్కర్. అతని మనసులో ఏవో ఆలోచనలు రేకెత్తుతున్నాయి. అతని శరీరంలో ఏదో కోరికలు చెలరేగుతున్నాయి. చల్లటి గాలి, చక్కని వెన్నెల అతనిలోని కోరికలను మరింత రెచ్చగొట్టాయి.


అతను నెమ్మదిగా బెడ్‌రూంలోకి వెళ్ళాడు. భార్య సరళ అమాయకంగా నిద్రపోతున్నది. ఆమె పడుకొని తీరు, దుస్తులు కొంత తొలగటంతో కనిపించిన అవయవాల ఒంపులు అతని నిగ్రహశక్తిని చంపివేశాయి. ఎన్నో రాత్రులుగా అణచు కొన్న ఆశ, ఆవేశం ఒక్కసారి పొంగాయి.

ఒక్కసారి ఆమెమీదకు వంగి ఆత్రంగా ఆమె పెదవులమీద ముద్దుపెట్టుకున్నాడు. అతని చేతులు ఎన్నడూ తడమని ఆమె అవయవాలను తనివితీరా స్పృశించాయి. ఆ స్పర్శతో సరళ గభాలున లేచింది. ఆమెకు జరుగుతున్నది అర్థమయ్యేటప్పటికి కొన్ని క్షణాలు పట్టింది. అర్థంకాగానే మీదికి ఒంగుతున్న భర్తను ఒక్కసారిగా తోసింది. అతను క్రింద పడ్డాడు. తిరిగి ఆమెమీదకురికాడు. సరళ అతని కౌగిలి లోంచి విడిపించుకోటానికి ప్రయత్నించింది. కాని కాంక్షతో, కసితో వున్న ఆకౌగిలింంచి తప్పించుకోలేకపోయింది, అన్ని రకాలుగా ప్రయత్నించి అసహాయంగా, అచేతనంగా అతనికి లొంగిపోయింది,

* * *

"డియర్ మూర్తీ,

నీకు ఉత్తరం రాద్దామనుకుంటూనే ఆలస్యం చేశాను. ఎందుకో తెలుసా? ఏనాటి కైనా సరళ మనసు మారుతుందనీ, నాతో సరదాగా, సంతోషంగా గడుపుతుందనే ఉద్దేశ్యంతో ఉన్నాను కనుక, కాని ఆ అవకాశం నాకు దూరంగా కూడ కన్పించటం లేదు. కనీసం బాబు పుట్టిన తరువాతనైనా సరళ నాకు దగ్గరవుతుందని ఆశించాను, కాని యిప్పుడు పూర్తిగా నన్ను నిర్లక్ష్యం చేస్తోంది. నా నీడ కూడ తనమీద




గాని, బాబుమీదగాని పడినా భరించలేని స్థితికి ఆమె వచ్చింది. యీ పరిస్థితిలో నేను ఆమెకు ఎదురుగా ఉండి దూరమయ్యేకంటే దూరంగా ఉండి దగ్గరవటం మంచిదనే నిర్ణయానికి వచ్చాను. అందుకనే బొంబాయి ట్రాన్స్ఫర్ చేయించుకొన్నాను. యింక వారం రోజులలో నేను వెళ్లిపోతాను. యింకొక్క విషయం. మీ చెల్లెలికి యిష్ట మైతే విడాకులు తీసుకొని ఆమెను శాశ్వ తంగా బంధవిముక్తిరాలిని చేద్దామను కుంటున్నాను. నేను ఎంత కష్టమైనా భరిస్తాను ఆమె సుఖంకోసం. మనం యిద్దరం కలసి ఎన్నో నిర్ణయాలు తీసుకొన్నాము. అందుకనే యీ ఆఖరి నిర్ణయం కూడ యిద్దరం కలిసి తీసుకుందామనే ఉద్దేశ్యంతో రాస్తున్నాను. నీవు వెంటనే బయలుదేరి వస్తావని ఆశిస్తాను,

ఇట్లు,
భాస్కర్

P. S.: ఆస్తి అంతా బాబు పేర రాసి సరళను గార్డియన్‌గా పెడదామను కుంటున్నాను.

* * *

రైలు వేగంగా పరుగిడుతోంది. మూర్తి ఆలోచనలు అంతకన్న వేగంగా వెనక్కు పోతున్నాయి. తాను సనాతన సంప్ర దాయాలు సశాస్త్రీయంగా పాటించే కుటుం బంలో పుట్టి పెరిగినా మొట్టమొదటినుంచి ఆ ఆచారాలనీ, అలవాట్లనీ ప్రతిఘటిస్తూనే ఉండేవాడు,

చివరకు విదేశాలకు వెళ్లి రావటంకూడ పాపమనే వాదాన్ని ఖండించి, అందరినీ ఒప్పించి అమెరికా వెళ్లి వచ్చాడు,

తాను అమెరికాలో ఉండగానే సరళకు పెళ్లి చేశారు. కాని పెళ్ళి అయిన కొన్ని నెలలకే సరళ భర్త కారు ఏక్సిడెంట్‌లో మరణించినట్టుగా తనకు తెలియనివ్వలేదు. సరిగ్గా తాను వచ్చే రోజునే సరళ జుట్టుతీసి ఆచారం ప్రకారం విధవను చెయ్యాలని ప్రయత్నిస్తుంటే తాను అందరినీ ఎదిరించి ఆ పని జరక్కుండా చూశాడు.

ఆ పల్లెటూళ్లో ఉంటే ఆమెను మనిషిగా చూడరని తనకు ఉద్యోగం రాగానే మద్రాసు తీసుకొచ్చాడు. తాను ఎంత బతి మాలినా బొట్టు, కాటుక, పూలు, నగలు పెట్టుకుంటానికి అంగీకరించేది కాదు సరళ. అలా మోడుబారిన జీవితం గడుపుతూ ఉండేది.

తరువాత తనకు భాస్కర్‌తో స్నేహం కలవడం, అతను జరిగినదంతా విని జాలి పడటం, నెమ్మదిగా సరళను మార్చడానికి ప్రయత్నించడం జరిగింది.

సరళ కూడ మామూలుగా తిరగడం ఆమెలోని నిరాశ, నిస్పృహ తొలగిపో వడం తనకెంతో ఆనందం కల్గించాయి.

ఆ తరువాత భాస్కర్ సరళను పెళ్ళి చేసుకొంటానని అడగటం తాను అంగీ కరించటం జరిగింది. కాని సరళ అందుకు ఒప్పుకోలేదు. చివరకు సరళ పెళ్ళి అయితేగాని తను పెళ్లి చేసుకోదలుచుకో లేదని గట్టిగా చెప్పేసరికి సరళ ఒప్పు కుంది. ఆ విషయం తను భాస్కర్‌కి చెప్పలేదు. చివరకు పెద్దవాళ్ల యిష్టం లేకుండానే, వాళ్లిద్దరూ రాకుండానే సరళ, భాస్కర్‌ల పెళ్లి జరిపించేడు.

కాని అన్నకోసం పెళ్లికి అంగీకరిం చిందిగాని భర్తను ఏనాడూ దగ్గరకు రానీలేదు సరళ. భాస్కర్ మొట్టమొదటి సిగ్గేమో అని ఊహించాడుగాని తరువాత అసలు విషయం గ్రహించుకున్నాడు.

ఆ విషయాలన్నీ తనకు తెలిశాయి. కాని తను అసమర్థుడిలా ఏమీ చేయలేక పోయాడు.

కనీసం సరళ తల్లి అయినా అయితే గత స్మృతులు మరచి కొత్త జీవితం ప్రారంభిస్తుందేమోనని చెప్పాడు భాస్కర్‌తో.

కాని సరళ తల్లి అయిందికాని వాళ్లి ద్దరి మధ్య దూరం మరింత పెరిగింది.

వాళ్ల ఈ స్థితికి కారకుడు తనేనా?


రైలు ఆగడంతో మూర్తి ఆలోచ నలు ఆగాయి.

* * *

కారు చప్పుడు విని బయటకు వచ్చింది సరళ. మూర్తి టాక్సీవాడికి డబ్బులిస్తు న్నాడు.

'అన్నయ్యా!' అంటూ ఎదురువెళ్లింది.

మూర్తి మొహం తిప్పుకొని లోపలికి వెళ్లాడు. అన్నయ్యకు కోపం వచ్చిందని గ్రహించింది సరళ.



"నేను చేస్తున్నది ప్పేనంటావా అన్నయ్యా?"

"కాదమ్మా తప్పంతా ె. ఏ చీకూ చింతాలేకుండా తిరుగు వ్వు వాడికి చెల్లెలనే స్వార్థంతో ఏమ్మ కట్టబెట్టటం నాది తప్పు. జీవితం జీవి ానికే అనే ఉద్దేశ్యంతో మోడువారిన ి జీవితానికి కొత్త అందం, కొత్త అ చూపించాలనుకోవటం నాది తప్పు. ఆవేశంగా అన్నాడు మూర్తి.

"పాత జీవితం నేను ఃరచిపోలేక పోతున్నాను. అన్నయ్యా! ప్రతిక్షణం గడిచిన సంఘటనలు నా గుండెల్లో మంటలు రేపుతున్నాయి. ఒకసారి పెళ్లయిన నాకు వేరొకరిని చేసుకొని భర్తగా ఆదరించాలంటే యింకా నా అంతరాత్మ అంగీకరించటంలేదు అన్నయ్యా." వెక్కి వెక్కి ఏడ్వసాగింది సరళ.

"ఊరుకో అమ్మా! ఊరుకో! తరతరాలుగా జీర్ణించుకుపోయిన యీ సంప్రదాయాలు మార్చుకోవాలంటే కొన్నిరోజులలో అయ్యేపనికాదు. కాని యీమధ్య బాస్కర్‌తో నీవు మరీ అసహ్యంగా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నావని విని నాకు బాధకల్గింది. కట్టుకున్న భార్యను యిష్టం లేదని తాకకుండాకూడ యిన్నేళ్లు గ పాడమ్మా అతను. అలాంటి వ్యక్తితో నీ ఉండవలసిన తీరు యిదేనా." అంటూ తీక్షణంగా చూసాడు మూర్తి ఆమెవంక.

"కాదన్నయ్యా! ఆయన మా పోయారు! ఆయన యిదివరకటి మని కాదు. చివరకు ఒకరోజు పశువులా, రా సుడిలా నన్ను.......ఎలా చెప్పే అన్నయ్యా?"

"నాకు తెలుసమ్మా! నీవు చెప్పాల్సి పనిలేదు. కాని దానికి కారణం నేనమ్మా!


*With the Best Compliments From:*

**M SECUNDERABAD AGRICULTURAL, MACHINERY Co/AGENCIES**

150, Rashtrapathi Road, SECUNDERABAD 3.

Phone : 72813

Regd. Dealers for

M/s. Carborundum Universal Limited,

for Red Indian Brand Coated and

Bonded products.

ఫాషన్
వస్త్రాలు
లభించే
చోటు—
కళ్ళు చెదిరే
క్రొంగొత్త
డిజైన్లు
పండుగ
రంగులు—
పట్టు చీరెలకు
పట్టుగొమ్మ—
పేరు
పొందిన
మిల్లు
లన్నిటికి
నెలవు—
దీపావళి
శుభా
కాంక్షలతో



విజయ…డ
ఫోన్: 765[illegible]7
అశోక్ …టోర్స్

ఏ విధంగానైనా నీ కడుపు పండితే ఆ మాతృత్వపు మమతలో నీ గత జీవితం మరచిపోయి కొత్త జీవితం ప్రారంభిస్తా వనే ఆశతో నేనే ఆ సలహా ఇచ్చాను. కాని అతను మొదట అంగీకరించలేదు. చివరకు నేను బలవంతం చేస్తే ఒప్పుకున్నాడమ్మా! ఇప్పుడైనా తెలిసిందామ్మా! నీ భర్త ఎంత ఉన్నతుడో!!"

"నన్ను క్షమించన్నయ్యా! యిదంతా తెలియక వారిని అపార్థంచేసుకొని వారిని హింసించాను. వారి పాదాలమీద బడి క్షమాపణ కోరేవరకు నాకు మనశ్శాంతి లేదు!" అంటూ విలపించసాగింది సరళ.

"అంతా అయిపోయిందమ్మా నిన్ను బాధపెట్టటం యిష్టంలేక నీకు దూరంగా వెళ్ళిపోతున్నాడు భాస్కర్! ఇదిగోనమ్మా అతను వ్రాసిన ఉత్తరం." అంటూ జేబు లోంచి ఉత్తరం తీసియిచ్చాడు మూర్తి.

గబగబా ఉత్తరం చదివింది సరళ. "నేను పట్టి మూర్ఖురాలిని అన్నయ్యా! చేతులారా నా భర్తను దూరంచేసుకున్నాను. నా పాపానికి నిష్కృతి లేదు." అంటూ గోడకేసి తల కొట్టుకోసాగింది సరళ.

"యింట్లోవాళ్ళందరూ ఏమయ్యారు యింకొంచెంఉంటే బాబు కారుక్రింద పడే వాడు. సమయానికి నేను వచ్చి యివతలకు లాగాను" అంటూ లోనికి వచ్చాడు భాస్కర్.

సరళ గబాలున వెళ్ళి అతని కాళ్ళమీద బడింది.

"ఏమిటిది సరళా! లే! ఏడవబోకు" అంటూ లేవనెత్తి ఆమెను దగ్గరకు చేర్చుకున్నాడు భాస్కర్.

"భాస్కర్ జరిగింది మరచిపో! సరళకు పునర్జీవితం ప్రసాదించు" అంటూ భాస్కర్ చేతులు పుచ్చుకున్నాడు మూర్తి.

బాబు నవ్వుతూ చూస్తున్నాడు.

*